# అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 02 ఆగస్టు 2023 పేజీలు : 04


## పిల్ల కాలువలు, లక్షల ఎకరాలకు సాగునీరు అంటివి.. కనీసం ఒక్క కాలువ త్రవ్వారా, ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇచ్చారా..

**- వినేవాడు ఉంటే పేరూరు ప్రాజెక్టు కూడా నేనే కట్టానంటావ్ - మీ నాలుగేళ్ల తీరుపై రేపు చంద్రబాబు సినిమా చూపించబోతున్నారు - ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి పరిటాల సునీత స్ట్రాంగ్ కౌంటర్ - చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలని శ్రేణులకు సునీత విజ్ఞప్తి**

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త బ్యూరో**

మేము అధికారంలోకి వచ్చాక రాప్తాడు నియోజకవర్గంలో పిల్ల కాలువలు తవ్వుతాం, లక్ష ఎకరాలకు నీరు అందిస్తామని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి గొప్పలు చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఒక్క కాలువైనా తవ్వారా, ఒక్క ఎకరాకైనా అదనంగా నీరు ఇచ్చారా అని మాజీ మంత్రి పరిటాల సునీత నిలదీశారు. ఈ నెల 3వ తేది టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆత్మకూరు మండలంలో పర్యటిస్తున్న నేపథ్యంలో ఆమె పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి రాప్తాడు నియోజకవర్గానికి చెందిన మండల కన్వీనర్లు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. చంద్రబాబు పర్యటనలో కొన్ని మార్పులు చోటు చేసుకున్నట్లు సునీత వివరించారు. మొదట ఎంవైఆర్ కళ్యాణ మండం నుంచి ఆత్మకూరు మండలంలోని సింగనగుట్ట రెండవ పంప్ హౌస్‌ను, అసంపూర్తిగా ఉన్న కాలువను పరిశీలించి, అక్కడి నుంచి ఆత్మకూరులో రైతులు, ప్రజలను ఉద్దేశించి బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. అయితే ఈ పర్యటనలో కొన్ని మార్పులు చేసినట్లు సునీత తెలిపారు. ఎంవైఆర్ కళ్యాణ మండపం నుంచి ఉదయం ఆత్మకూరు సమీపంలోని సింగనగుట్ట దగ్గర పంప్ హౌస్ నిర్మాణ పనులను అలాగే కాలువ అర్ధాంతరంగా నిలిపివేయడాన్ని చంద్రబాబు పరిశీలిస్తారన్నారు. ఆ తర్వాత అక్కడే రైతులతో, భూములు ఇచ్చిన నిర్వాసితులతో సమావేశం అవుతారని చెప్పారు. అక్కడి నుంచి నేరుగా కియా, గొల్లపల్లి రిజార్వాయర్‌ను సందర్శించేందుకు వెళ్తారని వివరించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ఎలాంటి సభ ఉండదని చెప్పారు. ఈ పర్యటనలో టీడీపీ శ్రేణులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సునీత పిలుపునిచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తీరు చూస్తుంటే వినేవాడు ఉంటే పేరూరు ప్రాజెక్టు కూడా నేనే కట్టానని చెప్తారని అన్నారు. పేరూరు ప్రాజెక్టుకు 10 కోట్లతో నీరు తెస్తానని చెప్పి ప్రగల్భాలు పలికారని, అందుకోసం కాలువలు కూడా తవ్వించారని ఇప్పుడు ఆ కాలువలు ఏమయ్యాయో ఒకసారి ప్రకాష్‌రెడ్డి వెళ్లి చూడొచ్చన్నారు. కోట్ల రూపాయలు వంకల పాలు చేసిన ఘనత ప్రకాష్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వర్షాధారంగా నీరు వస్తే అధినేత తెచ్చానని చెప్పుకునే గ్లోబెల్ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. మేము శాశ్వత ప్రతిపాదికన నియోజకవర్గానికి నిలిచిపోయేలా ప్రాజెక్టులు నిర్మించాలని భావించామని అందుకే 803 కోట్ల రూపాయలు నిధులుకూడా మంజూరు చేయించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధజుంచిన పనులు కూడామొదలు పెట్టామని అయితే దురదృష్ట వశాత్తు అధికారం పోవడంతో మీరు వచ్చారన్నారు. నియోజకవర్గంలో పిల్ల కాలువలు తవ్వుతాం, లక్ష ఎకరాలకు నీరు అందించి సస్యశ్యామలం చేస్తామని చెబుతున్నారని నాలుగున్నర సంవత్సరాలు పూర్తయిన మీరు ఒక్క ఎకరాకైనా అదనంగా నీరు ఇచ్చారా అని నిలదీశారు. ఆ రోజు చంద్రబాబు గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మించకపోయి ఉంటే కియా పరిశ్రమ కూడా వచ్చేది కాదని అన్నారు. నాలుగేళ్లుగా మీరు చేసింది ఏంటో చెప్పకుండా వైఎస్ హయాంలో ఇంత చేశాము అత చేశామంటున్నారని.. కానీ ఆ రోజుల్లో మీరు చేసింది కేకు మీద క్రీములు తిని బ్రెడ్‌ను వదిలి వేసినట్టు మట్టి పనులు మాత్రమే చేసి ఫారెస్ట్ క్లియర్స్‌లు తేవడం చేతకాక జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేసి దోపిడి చేశారన్నారు. కనీసం పనులు చేసిన సబ్ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా వారిని బెదించి డబ్బులు ఎగ్గొటారు. మీ ఈ నాలుగున్నరేళ్ల పాలన ప్రజలకు ఒక శాపం లాంటిదని పరిటాల సునీత విమర్శించారు. మీరు చేసిన నిర్వాకాన్ని ప్రజలకు చూపించేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు క్షేత్రస్థాయి పర్యటన చేస్తున్నారని సునీత వివరించారు.

## మీ రాక ప్రభావం మేఘాల మీద పడకూడదని భగవంతున్ని కోరుకుంటాం

మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**- మీ హయాంలోప్రాజెక్టులు పచ్చి మోసం.. దగా.. - ప్రాజెక్టుల పేరుత నీళ్లు తీసుకొచ్చే విషయంలో చిత్తశుద్ధి ఉన్నది రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి మాత్రమే - పేరూరు డ్యాంకు హంద్రీనీవా నీటిని ఇవ్వాలని పేరూరు జల సాధన సమితి పేరుతో ఉద్యమాన్ని తీసుకొచ్చింది నేను.. - పేరూరు డ్యాంకు ఒక టీఎంసీ నీటిని కేటాయిస్తూ జీఓ తెచ్చింది మేము ఇచ్చింది మా జగనన్న - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి**

**అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త బ్యూరో**

మీ కుమారుడు జిల్లాలో పర్యటించినప్పుడు మేఘాలు పారిపోయాయి. ఆయన రాయలసీమ దాటిన తర్వాత మేఘాలు తిరిగి వచ్చాయి. మళ్లీ మీరు ప్రాజెక్టుల సందర్శన పేరుతో రాయలసీమ పర్యటన పెట్టుకున్నారు. రైతులందరూ ఆందోళన చెందుతున్నారు. మీరాకు ప్రభావం మేఘాల మీద పడకూడదని భగవంతుడిని కోరుకుంటాం అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చంద్రబాబునాయుడు పర్యటనను ఉద్దేశించి అన్నారు. సోమవారం అనంతపురంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబునాయుడు జిల్లాకు రావద్దని మేము చేసిన విజ్ఞప్తిని మన్నించి పూర్తిగా రాకపోయినా అరకొరగా కళ్యాణదుర్గం నియోజకవర్గం, జీడిపల్లి రిజర్వాయర్ల పర్యటనను రద్దు చేసుకున్నందుకు ధన్యవాదాలు, ఆత్మకూరు వద్ద జీడిపల్లి-పేరూరు ప్రాజెక్టు పనుల పరిశీలన పర్యటన కూడా రద్దు చేసుకుంటే మంచిదన్నారు. తాగునీటి ప్రాజెక్టులపై మీకు చిత్తశుద్ధి ఉందంటే నమ్మడానికి ఎవరు చెవిలో పూలు పెట్టుకోలేదు. హంద్రీనీవా ప్రాజెక్టు రూపకల్పన స్వర్గీయ శివరామకృష్ణయ్య చేతుల మీదుగా స్వర్గీయ రామారావు హయాంలో జరిగింది. రామారావు మరణానంతరం 1998లో ఆత్మకూరు వద్ద శిలాఫలకం వేశారు. హంద్రీనీవా సాగునీటి ప్రాజెక్టును కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాకు తాగునీటి ప్రాజెక్టుగా, భూ గర్భ జలాలు పెంపుదల చేసే ప్రాజెక్టుగా, చెరువులకు నీళ్లిచ్చే ప్రాజెక్టుగా మార్చారు. ఇక్కడ కూడా మీ చిత్తశుద్ధి ప్రశ్నార్థకమే. శ్రీశైలం రిజర్వాయర్ వద్ద పంపుహౌస్ నిర్మాణానికి మీరిచ్చిన 68 జీఓలో ఎక్కడా లేదు. 128 కిలోమీటర్ల పొడవు చూపించారు. శ్రీశైలం నుంచి చిత్తూరు జిల్లాకు 560 కిలోమీటర్లు ఉంది. ఇలాంటిది కేవలం 128 కిలోమీటర్ల కాలవతో మూడు జిల్లాలకు తాగునీరు ఇస్తామని మిగతా 4 లో

## నేడు చంద్రబాబు అనంతకు రాక

**- రేపు రాప్తాడు నియోజకవర్గంలో పర్యటన.. - పేరూరు ప్రాజెక్టు పరిశీలన - ఉరవకొండ నియోజకవర్గ పర్యటనపై నేతల మధ్య భిన్నాభిప్రాయాలు**

**అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనకు బుధవారం వస్తున్నారు. బుధవారం రోజు కడప జిల్లా పర్యటనను ముగించుకుని రాత్రికి అనంతపురంలోని బళ్లారి రోడ్డులో ఉన్న ఎంవైఆర్ కళ్యాణ మండపానికి చేరుకుని అక్కడే బస చేయనున్నారు. గురువారం రాప్తాడు, ఉరవకొండ, పెనుకొండ తదితర నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. రాప్తాడు నియోజకవర్గం, ఆత్మకూరు మండలంలో పర్యటించి పేరూరు ప్రాజెక్టుకు సంబంధించి కాలువ పనులు పరిశీలించి ఆత్మకూరులో ఏర్పాటు చేసే సభలో ప్రసంగించనున్నారు. రాప్తాడు నియోజకవర్గా నికి సంబంధించి చంద్రబాబు పర్యటనపై మాజీ మంత్రి పరిటాల సునీత, టీడీపీ నాయకులతో జరిగిన సమావేశంలో క్లారిటీ ఇచ్చారు. ఆత్మకూరు నియోజకవర్గం తర్వాత ఉరవకొండ నియోజకవర్గం, తదితర నియోజకవర్గాల్లో చంద్రబాబునాయుడు పర్యటన గురించి ఇంకా క్లారిటీ లేదు. ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటనకు సంబంధించి ఇద్దరు టీడీపీ నేతల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు సమాచారం. టిడిపి జిల్లా నేత ఒకరు ఒక ప్రతిపాదన ఇస్తే, టీడీపీ నియోజకవర్గ నేత మరో ప్రతిపాదనను తెరపైకి తెచ్చినట్లు తెలియవచ్చింది. ఇద్దరు టీడీపీ నేతల మధ్య సమన్వయం లేకపోవడంతో ప్రోగ్రామ్ ఖరారు కావడంతో జాప్యం జరుగుతు న్నట్లు తెలియవచ్చింది. మంగళవారం రాత్రి పొద్దుపోయే వరకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటనకు సంబంధించి మార్పులు చేర్పులతో కూడిన ప్రోగ్రామ్‌ను అధికారికంగా విడుదల చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. చంద్రబాబుపర్యటనఎలా సాగుతుందన్నది టీడీపీ కార్యకర్తలు, నాయకుల్లో ఆసక్తి కరంగాఉంది. ఆగస్టు1వతేది నుంచి రాయలసీమలో ప్రాజెక్టుపనుల పరిశీలనకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు బయల్దేరిన విషయం తెలిసిందే. బుధవారం కడప జిల్లా కొండాపురం వద్ద గండికోట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పరిశీలించి కొండాపురం, పులివెందుల, సింహాద్రిపురం, బలపనూరు మీదుగా పులివెందులకు వెళ్తారు. మధ్యాహ్నం 3 గంటలకు పులివెందుల మార్కెట్‌యార్డు వద్దకు చేరుకుని అక్కడి నుంచి పులివెందులలో రోడ్డు షో నిర్వహించి పులివెందులలోని ఫ్లైఓవర్ వద్ద ప్రజలనుద్దేశించి మాట్లాడుతారు. ఆ తర్వాత పులివెందుల నుంచి ముదిగుబ్బ, బత్తలపల్లి మీదుగా అనంత పురంలోని బళ్లారి రోడ్డులోగల ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌కు చేరుకుని అక్కడే బస చేస్తారు. 3వ తేది ఉదయం రాప్తాడు నియోజకవర్గం, ఆత్మకూరు మండలంలో పేరూరు ప్రాజెక్టు పనులు పరిశీలిస్తారు. ఆత్మకూరు మండలంలో సింగనగుట్ట లిఫ్ట్‌లో 2వ పంప్ హౌస్ పనులను అసంతృప్తిగా ఉన్న కాలువ పనులను పరిశీలించి ఆత్మకూరులో ఏర్పాటు చేసే సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆ తర్వాత చంద్రబాబు పర్యటనకు సంబంధించి అధికారికంగా విడుదలచేయాల్సి ఉంది. చంద్రబాబు జిల్లా పర్యటనలో పెనుకొండ ప్రాంతంలోని గొల్లపల్లి రిజర్వాయర్ పనులను, కియా కార్ల ఫ్యాక్టరీని పరిశీలిస్తారని పేర్కొన్నారు. ఇంకా అధికారికంగా సమాచారం రావాల్సి ఉంది. ఇదిలా ఉండగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు బికె.పార్థసారథి, మాజీ మంత్రులు పరిటాల సునీత, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తదితర టిడిపి జిల్లా నేతలు భారీ సన్నాహాల్లో ఉన్నారు.

## రాజకీయ పార్టీల సమావేశంలో ఉద్రిక్తత..!

**-బలాబలాలు తేల్చుకునే వేదికన్నట్టు పెద్దఎత్తున తరలివచ్చిన వైసీపీ, టీడీపీ శ్రేణులు**
**-టీడీపీ నాయకులపైకి వైసీపీ నాయకుడొకరు ఛైర్ ఎత్తడంతో తోపులాట, సవాళ్ళు**
**-వైసీపీ-టీడీపీ నాయకుల మధ్య రక్షణ గోడగా ఏర్పడి సమావేశం జరిపిన పోలీసులు**
**-చేసేదేమీలేక సమావేశాన్ని మరోమారు నిర్వహిస్తామంటూ ముగించిన ఈఆర్‌ఓ**

రాజకీయ పార్టీల సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ, ఉరవకొండ నియోజకవర్గ ఈఆర్‌ఓ కె.భాస్కర్‌రెడ్డి

టీడీపీ వారిపైకి ఛైర్ ఎత్తిన వైసీపీ నాయకుడు

**ఉరవకొండ, ఆగస్టు 1 ప్రభాతవార్త**

అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ నాయకుల వాదనలు, వాగ్వివాదాలు, సవాళ్ళు, ప్రతిసవాళ్ళు, తోపులాటలతో రాజకీయ పార్టీల సమావేశంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. బలాబలాలు తేల్చుకునే వేదికన్నట్లు ఇరుపార్టీలకు చెందిన నాయకులు పెద్దఎత్తున సమావేశానికి తరలిరాగా వాదనలు కొనసాగుతుండగానే వైసీపీ నాయకుడు ఒకరు టీడీపీ నాయకులపైకి ఛైర్ ఎత్తడంతో పరిస్థితి ఒక్కసారిగా చేయిదాటిపో యింది. పోలీసులు ఇరుపక్షాలను పక్కకు లాగేసి ఒకరి నొకరు కొట్టుకోకుండా అడ్డుకున్నారు. దీంతో ఇంత గందరగోళం మధ్య సమావేశం కొనసాగించ లేమంటూ నియోజకవర్గ ఎలక్టోరోల్ అధికారి, జెడ్పీసీఈఓ కె.భాస్కర్‌రెడ్డిసమావేశాన్ని మరోమారు నిర్వహిస్తామంటూ అర్ధాంతరంగా వాయిదా వేశారు. వివరాల్లోకి వెళితే...ఓటర్ల పరిశీలన ఇంటింటి సర్వే కొనసాగుతున్న క్రమం లో ప్రతి మంగళవారం రాజకీయ పార్టీల సమా వేశం నిర్వహిస్తున్నారు. ఈక్రమంలోనే పట్టణం లోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ ఎలక్టోరోల్ అధికారి, జెడ్పీ సీఈఓ కె.భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన నియోజ కవర్గ స్థాయి రాజకీయపార్టీల సమావేశంజరుగగా అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ పార్టీల నాయకు లు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరుకాగా మిగిలిన కాంగ్రెస్, బీజేపీ,జనసేన, సీపీఐ, సీపీఎం పార్టీల నాయకులు ఒకరిద్దరు మాత్రమేవచ్చారు. సమావేశాన్ని ప్రారంభించిన ఈఆర్‌ఓ కె.భాస్కర్ రెడ్డి మాట్లాడుతుండగా ప్రతిపక్షపార్టీలకుచెందిన కొందరు ప్రశ్నించడంమొదలుపెట్టడంతో ఆయన తీవ్రంగా స్పందిస్తూ పార్టీకన్వీనర్లను మాత్రమే సమావేశానికి రమ్మన్నామని ఇంతమంది ఎందుకొ చ్చారని ప్రశ్నించారు. ఈక్రమంలోనే మిగతా 4 లో

## ఉరవకొండ ప్రజల కన్నీటి కష్టాలు తీరేదెన్నడో..!

**- పక్షం రోజులకు ఒకసారి కూడా జరగని నీటి సరఫరా - అడుగంటి పోయిన నింబగల్లు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు - పీఏబీఆర్ నీటిపైనే ఆధారపడుతున్న 50వేల జనాభా - 4 నెలలుగా అస్తవ్యస్థంగా కొనసాగుతున్న నీటి సరఫరా**

నింబగల్లులోని పెద్ద సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నీరులేక ఎండిపోయిన దృశ్యం , బండ్ల పరుపు ట్యాంకులో నీరు అడుగంటి పోయిన దృశ్యం

విలేఖరులతో మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్

**ఉరవకొండ, ఆగస్టు 1 ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. దాదాపు 50వేల మందికిపైగా జనాభా కల్గిన పట్టణంలో కనీసం పక్షం రోజులకు ఒకసారి కూడా కుళాయిలకు నీటి సరఫరా జరుగని పరిస్థితి ఏర్పడటంతో గుక్కెడు నీటితో గొంతులు తడుపుకోవడానికి ప్రజలు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రజాప్రతినిధుల ఉదాశీన వైఖరి, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితులు నెలకొన్నాయని మాగోడు పట్టించుకునేవారే లేరని ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారు. వివరాల్లోకి వెళితే... ఉరవకొండ పట్టణానికి నింబగల్లు సీపీడబ్ల్యూ స్కీమ్, పీఏబీఆర్‌లోని శ్రీరామిరెడ్డి వాటర్ సప్లయి స్కీముల ద్వారా నీటి సరఫరా జరుగుతోంది. అయితే గడిచిన నాలుగు నెలలుగా మోటార్లు చెడిపోయాయని, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉందని, పైప్‌లైన్లు పగిలిపోయాయని వివిధ కారణాలతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వారం, పది రోజులకు ఒకసారి నీటి సరఫరా చేస్తూ వస్తున్నారు. అయితే జూలై మోదటి వారం నుండి పరిస్థితి మరితం దయనీయంగా మారింది. పట్టణానికి సంపృద్ధిగా నీటిని అందించడానికిగాను రూపొందించబడిన నింబగల్లులోని సీపీడబ్ల్యూ స్కీమ్‌కు చెందిన 3 సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నీరు అడుగంటి పోవడంతో కేవలం పీఏబీఆర్ నీటిపైనే ఆధారపడాల్సి వస్తోంది. ప్రస్తుతం మోదటి, రెండవ సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు నీరు లేక ఎండిపోగా 3వ కొత్తదైన (బండ్లపరుపు ట్యాంకు)లో నీరు దాదాపుగా అడుగంటిపోయింది. ఆ ట్యాంకు నుండే ప్రస్తుతం 7 గ్రామాలకు నీటి సరఫరా జరుగుతోంది. పట్టణానికి నీటిని సరఫరా చేయడానికి సదరు ట్యాంకు నుండి నీటిని తోడుకునే అవకాశం లేకపోవడంతో పీఏబీఆర్ నీటిపైనే ఆధారపడాల్సి వస్తోంది. సాధారణంగా సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు తుంగభద్ర జలాశయం నుండి హెచ్‌ఎల్‌సీ కాలువను నీటిని విడుదల చేసిన తరువాత కాలువలో నీరుపారినన్నిరోజులు పంపింగ్ చేసుకొని నిలువ చేసుకోవడం జరుగుతూ వస్తోంది. అయితే నీటిని నిలువ చేసుకోవడంలో అధికారులు జాగ్రత్తలు పాటించకపోవడం, సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు లీకేజీలు అధికమై నీరు వృధా అయిన క్రమంలోనే ఈ పరిస్థితులు నెలకొన్నట్లు తెలుస్తోంది. పీఏబీఆర్ స్కీమ్ విషయానికొస్తే పంపులు పూర్తిస్థాయిలో నడవకపోవడం, ఎప్పుడూ ఎదోఒక చోట పైపులు పగలడమో లేక మోటార్లు కాలిపోతుండటంతో నీటి పంపింగ్ సరిగ్గా జరుగడంలేదని చెప్పాలి. అటు సీపీడబ్ల్యూ స్కీమ్ నుండి నీరు రాక, ఇటు పీఏబీఆర్ నుండి అరకొరగా వచ్చే నీరు సరిపోక పట్టణంలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. ఇంత జరుగుతున్నా ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించి ప్రజల దాహార్తి తీర్చేందుకు చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రతిరోజూ పట్టణంలోని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ కార్యాలయం వద్ద ప్రజలు ఆందోళనలకు దిగాల్సి వస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా సరైన రీతిలో స్పందించి నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సి ఉంది.

### రెండు రోజుల్లో సమస్య పరిష్కరించకుంటే ప్రజాప్రతినిధుల ఇళ్లు ముట్టడిస్తాం: -ఎన్.మధుసూదన్, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి

పట్టణంలో 18 రోజులైనా కుళాయిలకు నీటి సరఫరా జరుగడంలేదు. అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీలు ఎప్పుడో వచ్చే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే ఓట్ల రాజకీయాల్లో నిమగ్నమయ్యాయితప్ప ప్రజలు పడుతున్న ఇబ్బందులను మాత్రం పట్టించుకోవడంలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు రెండు రోజులలోపు పట్టణంలో నీటి సరఫరా చేసి ఇకపై క్రమం తప్పకుండా రోజువిడిచి రోజు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టని పక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం, ప్రజాప్రతినిధుల ఇళ్లను ముట్టడిస్తాం.

## అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోండి

**- డిఐజిని కోరిన వైసిపి ఇన్‌చార్జ్**

**హిందూపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త**

హిందూపురంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై కఠినచర్యలు తీసుకోవాలని హిందూపురం నియోజకవర్గం వైసిపిఇన్‌చార్జ్ దీపిక, గుడ్డంపల్లివేణురెడ్డిలు అనంతపురం రేంజ్ డిఐజి ఆర్‌ఎన్‌అమ్మిరెడ్డిని కోరారు. మంగళవారం అనంతపురంవెళ్లి వారు డిఐజితో సమావేశమయ్యారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా కొందరు భూకబ్జాలకు, దౌర్జన్యాలకు దిగడం, పెట్రేగుతున్న దొంగతనాలు, మట్కా, గ్యాంబ్లింగ్ తదితర వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించి వాటిని అరికట్టేందుకు ఉక్కుపాదం మోపాలని కోరారు. దీనిపై డిఐజి స్పందిస్తూ ఆ దిశగా తగిన చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు.

## మరణించి జీవించాడు

**- గుండెపోటుతో మాజీ అర్చకులు మృతి - వైద్యకళాశాలకు శరీరదానం**



పూజారి నంజుండయ్య (ఫైల్‌ఫోటో), కుటుంబ సభ్యులు వ్రాసి ఇచ్చిన అంగీకారపత్రం

**హిందూపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త**

పట్టణంలోని మెయిన్‌బజార్‌లో వున్న శ్రీబసవేశ్వరస్వామి ఆలయంలో నాలుగు దశాబ్దాల పాటు అర్చకునిగా పనిచేసిన జంగమ పిసి నంజుండయ్య (62) గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందారు. మూడేళ్లుగా అనారోగ్య కారణాలతో ఆయన అర్చక వృత్తి నుండి వైదొలిగారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూశారు. మరణం ప్రతి ఒక్కరికి తప్పదు..చనిపోయాక శరీరాన్ని మట్టిలో కలిసి వృధా చేయడం కన్నా ప్రాణం లేని శరీరం పది మందికి ఉపయోగపడితే మేలు అని తన మిత్రులు కుటుంబ సభ్యులతో గతంలో ఆయన చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకుని చివరి కోరిక నెరవేర్చాలని నిర్ణయించారు. తుంకూరు జిల్లా మధుగిరిలో వరదాయని నేత్ర సంగ్రహణ కేంద్రం ప్రతినిధులు మంగళవారం ఉదయం ఇక్కడికి వచ్చి నంజుండయ్య రెండు కళ్లను సేకరించుకు వెళ్లారు. అనంతరం కర్ణాటకలోని చెళికెరలో బాపూజీ ఆయుర్వేదిక్ వైద్యకళాశాల నుండి అంబులెన్స్‌లో నిపుణులతో కూడిన బృందం హిందూపురం వచ్చి నంజుండయ్య శరీరాన్ని తీసుకెళ్లారు. ఇదిలా వుండగా నంజుండయ్య ఆ జన్మ బ్రహ్మచారిగా వున్నారు. ఒక అన్న, ఇద్దరు చెల్లుల్లు వున్నారు. కాగా అంతకుముందు వీరశైవలింగాయత్ సంఘం అధ్యక్షులు వీరభద్రప్ప, సంపత్, రమేష్, తదితరులతో పాటు చిరకాల మిత్రులు ఎంకె నాగరాజు తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. 40 ఏళ్లకుపైగా నిత్యం శివారాధన చేయడమే కాకుండా మరణించాక కూడా శరీర దానంతో అంతులేని పుణ్యం ఆర్జించి అందరికి అదర్శంగా నిలిచాడని కొనియాడారు.

# అక్రమాలకు తెరలేపిన విద్యాశాఖ

**డి.హిరేహాళ్ ఆగస్టు 1 ప్రభాతవార్త**

కంచే చేలు మేసిన చందంగా విద్యాశాఖలో దొడ్డి దారిన డెప్యుటేషన్ విదానంతో అక్రమాలకు తెరలేపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమకూర్చి చెక్కదిద్దాల్సిన అధికారులే తమ స్వార్థానికి విద్యార్థుల బంగారు భవిష్యత్తును అగమ్య గోచరంగా మారుస్తున్నారు. డెప్యుటేషన్‌పై ఇతర ప్రాంతాలకు ఎలా వెళ్తారని తాము రిలీవ్ చేయమని సంబందిత ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి నిరాకరిస్తే ఇదేంటి నీ పై అధికారుల మాటంటే మీకు లెక్కలేదా అంటు జిల్లా డిప్యూటి విద్యాశాఖాధికారి అన్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే డి.హిరేహాళ్ మండలం హోసగుడ్డం ఎంపియుపి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు కె.వరలక్ష్మి ని డెప్యుటేషన్‌పై ఎస్‌జిపి జిహెచ్‌ఎస్ గుంతకల్లుకు పంపారు. మండల పరిధిలోని కాదలూరు ఎంపియుపిఎస్ పాఠశాలలో పి.ఎస్. ఉపాధ్యారాలుగా విధులు నిర్వహిస్తున్న బి.భారతిని గుంతకల్లు ఎస్ఆర్ ఎంఎస్ మున్సిపల్ పాఠశాలకు గణితం(లెకల్లు) ఉపాధ్యాయురాలుగా డెప్యుటేషన్‌పై బదిలీ చేశారు. ఈ పాఠశాలలో 3వ తరగతి నుండి 8వ తరగతి వరకు 162 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రస్తుతం పాఠశాలలో అంతమంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే విద్యాబోదన చేస్తున్నారు. ఈ విషయమై కాదలూరు సర్పంచి లీలావతి, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మెన్ వన్నూరు స్వామి విలేకరులతోమాట్లాడుతూ జిల్లా విద్యా శాఖాధికారులు ఉపాధ్యాయులతో ముడుపులు పుచ్చుకుని దొడ్డిదారిన డెప్యుటేషన్‌కు తెరలేపారని ఈవిషయం తాము జిల్లాడిప్యూటి విద్యాశాఖాధికారిని చరవాణిద్వారావిచారిస్తే తమకు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని వారు ఆరోపించారు. తమ పాఠశాలకు వెంటనే పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను నియమించకపోతే పాఠశాలకు తాళం వేసి నిరసనలు చేపడుతామని వారు విద్యాశాఖాధికారులకు హెచ్చరికలు జారీచేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ అధికారులు తమ పిల్లల భవిష్యత్తును ఆదిలోనే కాలరాస్తున్నారని ప్రభుత్వం నాడు-నేడు నిధులతో పాఠశాలలను అందంగా తీర్చిదిద్దితే బోదనచేసే ఉపాధ్యాయులు లేకపోతే అవికాస్తా నిర్వీర్యమవుతాయని వాపోయారు. ఈ విదానంలోనే మండల పరిధిలోని మడేనహళ్ళి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఓ ఉపాధ్యాయురాలు డెప్యుటేషన్‌పై వెళ్ళేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం. ఇలా అయితే మండలంలో పాఠశాలలకు తాళాలు వేసుకుని విద్యార్థులను కూలిపనులకు పంపక తప్పదని తల్లిదండ్రులు జిల్లా విద్యాశాఖాధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తు మా పిల్లల భవిష్యత్తును కాపాడాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై జిల్లా డిప్యూటి విద్యాధికారి శంకర్‌ప్రసాద్‌ను వార్త దిన పత్రిక చరవాణీ ద్వారా సంద్రించగా తాము ఎలాంటి అక్రమాలకు తావివ్వలేదని చెప్పారు. జీరో సబ్జెక్టె కింద ఉపాధ్యాయులు, ఎంఈఓల అంగీకారం (విల్లింగ్) మేరకే డెప్యుటేషన్‌పై పంపామాని తెలిపారు. మాకు తెలిసిన ఉపాధ్యాయులు ఉన్నారని వారిని గుంతకల్లుకు బదిలీ చేయాలని గుంతకల్లు ఎమ్మెల్యే చెప్పినా అందకు సుముఖత తెలపలేదని ఆయన చెప్పారు. తమ పై అధికారి నిబందనలు అతిక్రమించి డెప్యుటేషన్‌పై బదిలీకి అంగీకరించరని తెలిపామని ఆయన తెలిపారు. అనంతరం డెప్యుటేషన్‌పై ఉపాధ్యాయుల రిలీవ్ విషయమై మండల విద్యాధికారి పి.సనోవర్‌బాష ను చరవాణి ద్వారా సంప్రదించగా ఆయన స్పందించలేదు.

# గర్భవతులకు చిక్సితలు

గర్భవతులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

**శెట్టూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శెట్టూరులో ఈ రోజు వైద్యాధికారి డాక్టర్ తరుణసాయి ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మాట్లాడుతూ.. సచివాలయం వారిగా ఆయా ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు వారివారి లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఎన్‌సిడిసిడి, ఆర్సిహెచ్, రక్తహీనత, హైరిస్క్‌తో ఉండే గర్భిణీ స్త్రీలు, ఆరోగ్య శ్రీ ఆపరేషన్ చేయించుకున్న వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం సబ్ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ తిరుపాలయ్య మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఆశా కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి జ్వరంకేసులు ఎన్నిఉన్నాయో వాకబుచేసిఎఎన్ఎంలకు, ఎంఎల్‌హెచ్‌పిలకు లేదాపై అధికారులకు గానీ తెలియచెప్పాలని కోరారు. ప్రతి శుక్రవారం ఖచ్చితంగా ఫ్రైడే డ్రైడే పాటించి, నీటి తొట్టెల్లో ఉన్న దోమల లార్వాలను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో శోభలత, పిహెచ్‌ఎస్ సరోజమ్మ, సూపర్ వైజర్లు లీలావతి, సుమతి, టిబి ఎస్టీఎస్ శివకుమార్, ఎంఎల్‌హెచ్‌పిలు, హెల్త్‌అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉన్నం ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు గరీబ్‌నగర్‌లో బేల్దారి బసన్న భార్య బోయ లక్ష్మిదేవి అనారోగ్యంతో ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని వైద్య ఖర్చుల నిమిత్తం చంద్రన్న స్ఫూర్తితో కళ్యాణదుర్గం టీడీపీ ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరనాయుడు, నాయకులు, కార్యకర్తలు ఆర్థిక సాయంగా రూ.5వేలు అందజేశారు.

# గంగవరంలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం

సంక్షేమ పథకాలను గురించి తెలియజేస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి

**బెలుగుప్ప, ఆగస్టు 01 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గంగవరం గ్రామంలో రెండవ రోజు కూడా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని సమస్యలు ఉంటే అక్కడే మండల అధికారులతో పరిశీలించి ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా విలేకర్లతో మాట్లాడుతూ.. మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రెవెన్యూ విలేజుల్లో 11 రకాల సర్టిఫికెట్లను వేలాది మంది ప్రజలకు అందజేస్తున్నామని, ఈప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను కూడా నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజలకు తెలియజేస్తూ ప్రభుత్వం అందజేస్తోందని, ఈ రాష్ట్రం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి దేశంలోని ఇతర రాష్ట్రాలుకూడా అనుసరిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఎం.రోజా, ఎంపిటిసి ప్రసాద్, చిన్నవీర, నరసింగప్ప, రామాంజినేయులు, రఘు, రవి, పూజారి రాము, మండల అధికారులు వివిధ గ్రామాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ

తల్లిపాలపై వివరిస్తున్న వైద్య సిబ్బంది

**బొమ్మనహాల్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మంగళవారం వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు తల్లిపాల వారోత్సవాలపై వ్లకార్డులు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి వైద్య సిబ్బంది మాట్లాడుతూ.. తల్లిపాలు పుట్టే బిడ్డకు శ్రీరామరక్ష అని ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలని ఆధునీకరణ కాలంలో చాలా మంది తల్లులు పుట్టిన బిడ్డకు పాలివ్వడం ఉద్యోగ రీత్యా విస్మరిస్తున్నారని, అందువల్ల పిల్లలకు వ్యాధినిరోధక శక్తి తగ్గి చిన్న వయస్సులోనే అనేక రోగాలకు గురవుతున్నారని, వచ్చేరోగాల నుంచిపిల్లలను రక్షిచాలంటే తప్పని సరిగా తల్లిపాలు అవసరమని, ఆగస్టు 1వ తేది నుంచి 3వ తేది వరకు వారోత్సవాలు నిర్వహించ బడునని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆశా నోడల్ ఆఫీసర్ శ్రీలత, ఎఎన్ఎంలు జైనాబి, భాగ్యశ్రీ, పవన్, చెన్నమ్మ, పవన్, శారద, మెహరున్నీసా, ఎంఎల్‌హెచ్‌పిలు నాగమణి, పవన్, రాధ, అఖిల, విజయలక్ష్మి వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# మెట్టును కలసిన పోగాకు రామచంద్ర


మెట్టు గోవిందరెడ్డిని కలసిన దృశ్యం

**రాయదుర్గం,ఆగష్టు 1, ప్రభాతవార్త:** పట్టణంలోని మెట్టు గోవిందరెడ్డి నివాసంలో ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డిని ఏపీ రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ పోగాకు రామచంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మాణించారు,బోకేతో అభినందనలు తెలిపారు.

# ఎస్ ఎస్ ట్యాంక్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

ఎస్ఎస్ ట్యాంక్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

**కణేకల్,ఆగష్టు 1,ప్రభాతవార్త:** కణేకల్,రాయదుర్గం పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు కణేకల్ సాయి బాబా గుడి ప్రాంతం వద్ద నిర్మించిన ఎస్ఎస్ ట్యాంక్‌ను రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ దివాకర్ మంగళవారం పరిశీలించారు. తుంగభద్ర జలాశయం నుండి ఆంధ్ర నీటి వాటా విడుదల చేయడంతో రాయదుర్గం పట్టణానికి ప్రధాన నీటి సరఫరా అందించే ఎస్ఎస్ ట్యాంక్‌కు హెచ్ఎంసి కాలువ నుండి నీటిని పంపి చేయి విషయంపై తగిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.రాయదుర్గం పట్టణప్రజల దహార్తిని తీర్చే ధ్యేవయంగా సక్రమంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ,ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరి అలంకరణలో శ్రీవాసవికన్యకా పరమేశ్వరి

శ్రీవాసవికన్యకా పరమేశ్వరిని శాకాంబరిగా అలంకరించిన దృశ్యం

**చిలమత్తూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీవాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారు మంగళవారం శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అధిక శ్రావణమాసం పురస్కరించుకుని అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ వారు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి - సర్పంచు కరుణాకర్‌గౌడ్

మొక్కలు నాటుతున్న సర్పంచు కరుణాకర్ గౌడ్

**గుడిబండ, ఆగస్టు 1 ప్రభాతవార్త :** గుడిబండ పంచాయితీ పరిధిలో సర్పంచు కరుణాకర్ గౌడ్ ఆద్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయితీ పరిధిలో దాదాపు మూడు వేల మొక్కలు నాటుతున్నామని నాటే ప్రతి మొక్కచెట్టుగా ఎదగడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని ప్రజలను కోరారు. అలాగే ప్రతి ఒక్కరు చెట్లను పెంచి భవిష్యత్తు తరాలకు కాలుష్యం లేని పర్యావరణాన్ని అందించాలని తెలిపారు. అదే విధంగా గుడిబండ కళాశాల విద్యార్థులు తమకు హాస్టల్‌సౌకర్యం కల్పించాలని సర్పంచు కరుణాకర్‌గౌడ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎల్కే నరసింహప్ప, ఎంపిటిసి వనజా శశిధర్, గుడ్డద హళ్లి నాగరాజు, యువకులు నటరాజు, భోజరాజు, మంజునాథ్, ఎస్ఎస్ గుండ్లు రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితురాలికి ఆర్థిక సహాయం

ఆర్థిసహాయం అందజేస్తున్న దృశ్యం

**ధర్మవరం,ఆగష్టు 1, ప్రభాతవార్త:** పట్టణం లోని 24వ వార్డులో పార్థసారథి నగర్‌కు చెందిన నారాయణ స్వామి,హేమవళి దంపతుల కుమార్తె విమన కోన్ని నెలలుగా కాడ్నీ సమస్యతో బాధపడుతు ఉండ.నమాచారం అందుకున్న జనసేనా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మండళవారం వారి ఇంటికి వెళ్లి తన వంతుగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆసుపత్రి కర్చుల నిమిత్తం అందజేశారు.ముున్ముందు కూడా దాతల ద్వారా మరింత సహాయం చేసేందుకు కృషి చూస్తానని తెలిపారు.ఇలంటి బాధితులను పట్టణంలోని దాతలు ఆదుకోవాలని వారు సూచించారు.అనంతరం కుటుంబ సభ్యులు చిలకం మధుసూదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కురుబలకు అన్ని పార్టీలు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

## -కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు


శ్రీనివాసులును సత్కరిస్తున్న కె.వి చలపతి

**హిందూపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు కురుబ కులస్తులకు ఎమ్మెల్యే, ఎంపి సీట్లు కేటాయించి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర కురబ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు కోరారు. మంగళవారం ఆయన బిసి సంఘం రాష్ట్ర కోశాధికారి కె.వి చలపతి నివాసంలో మీడియా సమావే శాన్ని నిర్వహించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 30 లక్షలకుపైగా జనాభా వుందని అందులో రాయలసీమ ప్రాంతంలో కురుబలు అధికశాతం వున్నారని కావునా అన్ని రాజకీయ పార్టీలు 10 శాతం టికెట్లు కేటాయించాలని ఊరేకే తూతూమంత్రంగా ఒకే నియోజకవర్గంలో అన్ని పార్టీలు టికెట్ ఇవ్వడం వల్ల కురుబ కులస్తులు నష్టపోతున్నారని, వేర్వేరు నియోజకవర్గాల్లో అవకాశాలు కల్పిస్తే అన్ని పార్టీల్లో కురుబలు గెలిచేందుకు తాము కృషి చేస్తామన్నారు. అదేవిధంగా రాబోవు రోజుల్లో కర్ణాటకలో గెలుపొందిన ఎమ్మెల్యేలకు హిందూపురం పట్టణంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో కనకదాసు విగ్రహావిష్కరణ కార్య క్రమాన్ని కె.వి చలపతి ఘనంగా నిర్వహించేందుకు ప్రథమ పాత్ర పోషించారని అదేవిధంగా ఈ కార్యక్రమానికి కూడా పెద్దఎత్తున కురుబ కులస్తులు తరలిరావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్ర కురుబ సంఘం కమిటీలో రాష్ట్రకార్యదర్శిగా కృష్ణగౌడ్, ఇసిమెంబర్‌గా ముదిరెడ్డిపల్లి రామచంద్రను నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి లింగమూర్తి, కె.వి చలపతి, అంజాలప్ప, గంగాధరప్ప, స్టోర్ రామకృష్ణ, నటరాజ్, రామాంజి, మాజీ కౌన్సిలర్ నారాయణ, శ్రీకంఠపురం శ్రీనివాసులు, మోతుకపల్లి నవీన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు.

# సింగిల్‌విండో అధ్యక్షుల నియామకం

దివాకర్‌రెడ్డి,

హనుమంతరెడ్డి,

బోయ అమరప్ప

**చిలమత్తూరు, ఆగస్టు 1 ప్రభాతవార :** చిలమత్తూరు మండల ఎడిసిసి సింగిల్‌విండో అధ్యక్షులుగా దివాకర్‌రెడ్డి, కోడూరు ఎడిసిసి సింగిల్‌విండో అధ్యక్షులుగా హనుమంతరెడ్డి, సోమగట్ట పిఎసిఎస్ చైర్మన్‌గా చెరువుముందరపల్లి బోయ అమరప్పలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పాఠశాలలో నాసా పోటీలు

మొక్కలు నాటుతున్న ఎంఇఒ

**హిందూపురం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో మంగళవారం నాసా పోటీ కార్య క్రమాలను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి గంగప్ప పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదగాలని భారతీయ శాస్త్రవేత్తలు ప్రయోగించిన చంద్రయాన్ 3 గురించి విద్యార్థులకు వివరించారు. కష్టపడి చదివి ఎవరైనా ఉన్నత స్థానాన్ని చేరుకోవచ్చని ఎంఇఒ అన్నారు. ఎంఇఒ చేతుల మీదుగా విద్యార్థులకు మెమెంటోలు అందచేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఎంఇఒ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, ఎఇ ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైకాపా ఇన్‌చార్జ్‌ని కలిసిన కురుబ సంఘం నాయకులు

దీపికా వేణురెడ్డిలను కలిసిన కురుబ సంఘం నాయకులు

**హిందూపురం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** హిందూపురం నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త దీపిక వేణురెడ్డిలను మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ హిందూపురం రాజకీయ చరిత్రలో మొట్టమొదటి సారి కురుబ సామాజిక వర్గానికి చెందిన ఒక మహిళకు అవకాశం కల్పించడం సంతోషించతగ్గ విషయమన్నారు. దీపికకు కురుబ సంఘం సహాయ సహకారాలు పూర్తిగా వుంటాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో కౌన్సిలర్ శివ, కురువ సంఘం నాయకులు కృష్ణగౌడ్, రామకృష్ణప్ప, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి అంబలి సమర్పణ

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

**హిందూపురం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలోని మోడల్‌కాలనీలో వెలసిన శ్రీఓంశక్తి కరిమరెమ్మ అమ్మవారికి మంగళవారం భక్తులు అంబలి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

అంబలి మోస్తున్న భక్తులు

# కార్మికుల కష్టాన్ని గుర్తించండి

మున్సిపల్ కార్యలయం ముందు బైటాయించి నిరసన తెలుపుతున్న కార్మికులు

**హిందూపురం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మున్సిపాలిటీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల కష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని కార్మిక సంఘం నాయకులు అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. తెల్లవారుజామున 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యాలయం ఎదుట బైటాయించి అధికారులు కార్యాలయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకునిగా వున్నప్పుడు మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామి ఇచ్చారని అదేవిధంగా అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని ఉద్యోగులకు మెరుగైన పిఆర్‌సి అందిస్తామని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరిని ఆరు నెలల్లో పర్మినెంట్ చేస్తామని హామిఇచ్చారని తీరాఅధికారంలోకివచ్చాక ముఖ్యమంత్రి హామీలు మరిచి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. ఆప్కాస్ విధానం అమలు పరిచి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మికుల నిరసన తెలుపుతున్న విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్ అక్కడికి వచ్చి కార్మికులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి జగదీష్, కోశాధికారి ఆనంద్, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు

**రొద్దం,ఆగస్టు 1,ప్రభాతవార్త:**

ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు ఆగష్టు 1 నుంయి 7 వరకు బాక్యంపల్లి గ్రామంలో పిల్లల తల్లులకు తల్లి పాల గురించి అవగాహన ఇచ్చిన ఐసిడిఎస్ సూపర్వజర్ సుజాతమ్మ అంగన్వాడి టీచర్ సరస్వతి.ఈ కార్యక్రమంలో పిల్లలు తల్లులు గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

# కూతురు అనుమానంతో పూడ్చి పెట్టిన లక్ష్మిదేవి శవానికి తిరిగి పోస్టుమార్టం

రీ పోస్టు మార్టం నిర్వహిస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** గత నెల 24న మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో మృతి చెందిన దొరగారి లక్ష్మిదేవి మృతదేహానికి మంగళవారం రెవెన్యూ,పోలీసుల సమక్షంలో రీ పోస్టు మార్టం నిర్వహించారు. చెన్నేకొత్తపల్లికి చెందిన దొరగారి పెద్దప్పయ్య భార్య లక్ష్మిదేవి జులై 24 వ తేదిన మృతి చెందిన కుటుంబ సభ్యులు జులై 25వ తేదిన స్థానిక, దద్దనం స్మశానంలో పూడ్చి పెట్టారు. లక్ష్మిదేవి మృతిపై అనంతపురంలో నివాసం ఉంటున్న ఆమె రెండవ కుమార్తె అయిన చంద్రకళ తమ తల్లి మృతి పట్ల తమకు అనుమానం ఉందని తిరిగి శవాన్ని వెలికి తీసి రీ పోస్టు మార్టం చేయాలని చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సికెపల్లి పోలీసులు జులై నెల 28వ తేదిన కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా స్థానిక తహశీల్దారు సబుద్దిన్ ఆదేశాల మేరకు మంగళవారం నల్లలక్ష్మిదేవి శవాన్ని వెలికి తీసి శవానికి, రెవెన్యూ అధికారులు ఎస్సై శ్రీధర్, అలాగే టెక్నీషియన్ రవి, ఆర్ఐ శివారెడ్డి పంచాయితీ విఆర్ఓ తులసమ్మ విఆర్ఏ శ్రీనివాసులు సమక్షంలో అనంతపురం, ప్రభుత్వ మెడికల్ కాలేజ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫ్లోరింగ్ సిక్స్ సైన్స్, అండ్ మెడిసిన్ సైన్స్, హెచ్ఓడి అయిన, శ్రీధర్‌చే రీ పోస్టుమార్టం పూర్తి చేశారు. అనంతరం తిరిగి శవాన్ని స్మశాన వాటికలో దహనం చేశారు. శవ పరీక్ష నివేదిక వచ్చిన తర్వాత కేసులో తదుపరి చర్య తీసుకుంటామని ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

# హాస్టల్‌నుంచి పారిపోయిన విద్యార్థిని

**అనంతపురం న్యూటౌన్,ఆగష్టు 1,ప్రభాతవార్త:**

పట్టణంలోని ఓ ఎస్‌సిహాస్టల్‌లో చదువుతున్న విద్యార్థిని హాస్టల్‌నుంచి సోమవారం పారిపోయింది. ఇటీవల మూడురోజులు సెలవులు రావడంతో ఆవిద్యార్థిని తమ స్వగ్రామానికి వెల్లి తిరిగి హాస్టల్‌కు సోమవారం వచ్చింది.అందరితో పాటు చదువుకోవడానికి వెల్లకుండా తనకు కుడువు నొపి అని చెప్పి హాస్టల్‌లోనే వుండిపోయింది. అదే రోజే ఉదయం గం.11ల సమయంలో అన్న అని చెప్పి ఆ విద్యార్థినితో మాట్లాడాలని బయటికి పిలిచాడు ఎంత సేపటికి విద్యార్థిని హాస్టల్‌లోపలికి రాకపోవడంతో వెంటనే సిబ్బంది చుట్టుపక్కలా వెతికారు. అలాగే ఆ విద్యార్థిని చదువుతున్న విద్యా సంస్థకు కూడా వెల్లి ఆరాతీశారు. అయినా కూడా ఆ విద్యార్థిని ఆచూకి తెలియకపోవడంతో హాస్టల్ సిబ్బంది ఆశాఖ ఉన్నతాధికారులకు తెలియజేసి స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది.వెంటనే పోలీసులు స్పందించి ఆ విద్యార్థినిని కర్నూలులో ఉన్నట్లు గుర్తించి అనంతపురంనకు పిలుచుకువచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. అయితే ఈ విషయాన్ని సంబంధిత అధికారులు బయటకు రాకుండా ఉంచడం గమనార్హం.హాస్టల్ వార్డన్ పర్యవేక్షన సరిగా లేకపోవడంతోనే ఈఘటన జరిగినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. అయితే ఇందుకు బాధ్యులు అయినవారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా..లేదా అన్నది వేచి చూడాల్సిందే.

# బీడీ కట్ట కోసం ఘర్షణ - ఒకరు మృతి

# కిడ్నాప్, హత్యాయత్నం కేసు ఛేదింపు - 7 గురు నిందితుల అరెస్టు

అనంతపురం, ఆగస్టు 1, ప్రభాతవార్త ప్రతినిధి

కిడ్నాప్, హత్యాయత్నం కేసును 48 గంటల్లో పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి 7 మంది నిందితులను అరెస్టు చేశారు. త్రీటౌన్ పోలీసుస్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను సిఐ ధరణికిషోర్ వెల్లడించారు. కర్నాటక రాష్ట్రం రాయచూర్ జిల్లాలో పూర్తిప్లి గ్రామ పంచాయతీకి సంబంధించి సర్పంచు ఎన్నిక జరగనుంది. ప్రతి రెండున్నర సంవత్సరానికి ఒకసారి రిజర్వేషన్ మారుతూ సర్పంచును మారుస్తారు. అయితే వార్డు మెంబరు కాలపరిమితి 5 సంవత్సరాలు. ఆగస్టు రెండో తేదీన సర్పంచు ఎన్నిక జరగనుంది. 16 మంది వార్డు సభ్యులు ఉన్నారు. ప్రస్తుతం సర్పంచు సరిత ఉన్నారు. ప్రస్తుతం శశికళ సర్పంచు అభ్యర్థిగా పోటీ చేయనున్నారు.సర్పంచి సరిత భర్త ప్రభాకర్ మల్లి తన భార్య సర్పంచి కావాలని వార్డు సభ్యుల మద్దతు కోరాడు. 8 మంది వార్డు సభ్యులకు గను తిమ్మప్ప నాయక్, నాగరాజు, వానేష్, లలీంద్ర, యల్లప్ప, సరసమ్మ, శశికళ, నాగరత్నమ్మలను అడిగాడు. అందుకు వారు ఒప్పుకోలేదు. దీంతో ప్రభాకర్ శశికళ వర్గంలోని ఒకరిని కిడ్నాప్ చేయాలని లేదా చంపాలని అనుకున్నాడు. ఇందులో భాగంగా బళ్లారి బైపాస్ రోడ్డులో ఈ నెల 29వ తేదీన 8 మంది వార్డు సభ్యులు నడుచు కుంటూ వెళ్తుండగా ఇన్నోవాలో తన అనుచరు లతో వచ్చిన ప్రభాకర్ అడ్డుకు న్నాడు. తిమ్మప్ప నాయక్ తల పై గాజు సీసాతో కొట్టి లలీంద్ర వ్యక్తిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. అతన్ని బళ్లారి ఫామ్ హౌ స్‌లో బెదిరించి ఎలాగైన ఎన్ని కలో మద్దతు ఇవ్వాలని లేదా ఎవరికి మద్దతు ఇవ్వకూడద ని, ఇస్తే చంపుతామని బెదిరి ంచారు. పోలీసులు వెతుకుతు న్నారన్న సమాచారంతో డి.హీ ంహోళ్ మీదుగా బెంగుళూరుకు వెళ్తున్నా రు. మార్గమధ్యలో ఓబుళాపురం చెక్‌పోస్టు వద్ద పోలీ సులు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో హనుమదాసు రాజు, ప్రశాంత్ వెంకటేశ్, రవికుమార్, సంజ, సతీష్ కుమార్, మహేష్‌లు ఉన్నారు. రెండు రోజుల్లో కిడ్నాప్, హత్యాయత్నం కేసును ఛేదించిన త్రీటౌన్ సిఐ దరణి కిషోర్, సిసి ఎస్ ఇన్‌స్పెక్టరు జి.టి. నాయుడు, ఎస్ఐలు సుధా కర్ యాదవ్, శ్రీకాంత్ సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ ప్రసాదరెడ్డి లు అభినందించారు.

వివరాలను వెల్లడిస్తున్న త్రీటౌన్ సిఐ ధరణికిషోర్

# రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించండి
## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యుగంధర్

పామిడి, ఆగస్టు 01 ప్రభాతవార్త

రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యుగంధర్ ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. మండల పరిదిలోని ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం జరిగిన ఆశాడే' కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యుగ ంధర్ సందర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు 12 వారాల లోపు గర్భవతులను తప్పక నమోదు చేసి వారిలో ప్రమాదకర గర్భ వతులను గుర్తించి తగు సూచనలను అందిస్తూ వారంతా కాన్పులు ప్రభు త్వాసుపత్రుల్లోనే జరిగేలా చర్యలు చేపడు తూనే ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా వుంద న్నారు. ఈనెల 7వ తేది వరకూ తల్లిపాల వారోత్సవాలను జరుపుతూ 10న నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలు, కాలేజీ ల్లో 19 ఏళ్ళలోపు వయస్సున్న వారందరికి ఆల్‌బెండజోల్ గులిగలను అందించాలని తెలియజేశారు. ప్రధానంగా మాతా శిశుమరణాలు జరుగకుండా గ్రామాల్లో అవగాహణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పిహెచ్‌సిని ఆశ్రయించే వారంతా నిరుపేద కుటుంబాలకు చెందిన వారేనని అందువల్ల వారికి మెరుగైన వైద్యసేవలు అందించటానికి కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిపిఎంఓ చెన్నకేశవులు, పిహెచ్‌సి సిహెచ్‌ఓ జయల క్ష్మి, డిపిహెచ్‌ఈఓ శ్రీధర్, పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనీల్‌కుమార్, సిబ్బంది, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొనా న్నారు.

ఆశాడే'లో మాట్లాడుతున్న డాక్టర్ యుగంధర్

# పథకాలపై అవగహణ పెంపొందిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలి
## - జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ

పామిడి, ఆగస్టు 01 ప్రభాతవార్త

ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అమలు చేస్తున్న పథకాలపై రైతుల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ ఆర్బీకేల సిబ్బందిని ఆదేశించారు. మండల పరిదిలోని గజరాంపల్లి, ఎద్దులపల్లి రైతు భరోసా కేంద్రాలను మంగళవారం తనిఖీలు చేసిన జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ సిబ్బంది రిజిష్టర్లను పరిశీలించారు. ఈక్రాప్ బుకింగ్‌ను పకడ్బందీగా చేపట్టాలని పొర పాట్లకు తావివ్వవద్దని సూచిస్తూ నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే ఉపేక్షించభోమని హెచ్చ రించారు. పిఎం కిసాన్ ఈకేవైసీ, పొలంబడి, సిసిఆర్సీ కార్డులు, ఫర్టిలైజర్స్ సేల్స్, కస్టమ్ హెయిర్ ఇంగ్ సెంటర్‌ను యంత్ర సేవ యాప్ నందు ఎంటర్ చేయటంపై చర్చించారు. రైతులు పిఎం కిసాన్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల వ్యవ సాయ అధికారిణి లీనా వసుంధర, ఏఈఓ శ్రీనివాసరావు, వివిఏ ధరణి, వివిఎఏ అధి నారాయణ, ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆర్బీకేల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

.ఆర్బీకే సిబ్బంది రిజిష్టర్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

# నగరంలో రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం
## - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త

నగరంలో రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని 44, 45వ డివిజన్‌ల పరిధిలో స్పెషల్ గ్రాంట్ నిధులు రూ.57 లక్షల వ్యయంతో చేపడు తున్నట్లు బిటి రోడ్ పనులకు నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మహ్మద్ వసీం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి కృషితో నగరంలో రూ. 800 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఇప్పటికే గుత్తి రోడ్డు నాలుగు వరుసల రహదారి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. బళ్లారి బైపాస్ నుంచి నగరం మీదుగా పంగల్ రోడ్డు వరకు నాలుగు వరుసల రహదారి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. వీటితో పాటు నగరంలోని అన్ని ప్రధాన రహదారులు అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు. నగరంలోని అంతర్గత రహదారుల అభివృద్ధికి దృష్టి సారించామన్నారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో రూ. 25 కోట్ల నిధులు వెచ్చించి నగర అభివృద్ధికి తీసుకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ నాగమోహన్, కార్పోరేటర్లు చంద్రమోహన్‌రెడ్డి, రాజేశ్వరి, అనిల్ కుమార్‌రెడ్డి, సైఫుల్లా బేగ్, లాలూ, శాంతిసుధ, బాలాంజినేయులు, కోఆప్షన్ సభ్యులు శంశుద్దీన్, నాయకులు మధు, సుబ్బయ్య పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న నగర మేయర్ వసీం

# అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తాం
## - 7న అగ్రిగోల్డ్ సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం

అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త బ్యూరో

అగ్రిగోల్డ్ ఏజెంట్లు, బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అసోషియేషన్ గౌరవాధ్యక్షులు నారాయణస్వామి, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 7న వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో రౌండ్ టుబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళ వారం జిల్లా కేంద్రంలోని సిపిఐ ప్రధాన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1995లో ఏర్పడిన అగ్రిగోల్డ్ కంపెనీ ప్రజల నుంచి నిబంధనలకు విరుద్ధంగా డిపాజిట్లను సేకరించడం జరిగిందని గుర్తు చేశారు. వ్యవసాయ రంగం, ఇతర వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టి వచ్చిన లాభాల్లో ఏ ఇతర బ్యాంకులు ఇవ్వనటువంటి లాభాలను చెల్లిస్తామని నమ్మబలికి ఖాతాదారులను నిలువునా మోసం చేశారని విరుచుకుపడ్డారు. సిబిఐ విచారణలో భాగంగా కోర్టుల్లోనూ, గ్రామ సచివాలయాల్లో బాండ్లను సమర్పించాలన్నా రూ.1180 కోట్లు చెల్లిస్తే పూర్తవుతుందని పేర్కొన్నారని ఇప్పటి వరకు కేవలం 9 వందల కోట్లు మాత్రమే చెల్లించారన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆగస్టు 15లోపు సీఎం జగన్‌తన హామీని నెరవేర్చని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న బాధితులందరూ అమరావతి రాజధానికి చేరుకుని ఎపి అసెంబ్లీ సహా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం కర పత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో అగ్రిగోల్డ్ ఏజెంట్ అండ్ వినియోగదారులవెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దేశ్వర్, జిల్లా అధ్యక్షులు నారాయణప్ప, జిల్లాప్రధాన కార్యదర్శి కుళ్లాయప్ప, మహిళ కార్యదర్శి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

# పీర్ల పండుగలో దళితునిపై హత్యా యత్నం దారుణం
## - నిందితున్ని శిక్షించాలి - ఎస్సీ ఎస్టీ జేఏసి సాకే హరి

రాప్తాడు, ఆగస్టు 1 ప్రభాతవార్త

పీర్ల పండుగలో దళితులపై హత్య యత్నం చేసిన నిందితున్ని శిక్షించాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. రాప్తాడు మండల పరిదిలోని అయ్యవారిపల్లి గ్రామంలో దళిత కుమార్‌పై కురుబ ఎర్రిస్వామి వేట కొడవలితో దాడి చేసి చంపాలని ప్రయత్నం చేశాడని నిందితునిపై కటిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలతో కలిసి జేఏసీ ఆధ్వర్యంలో ఎస్ఐ పివై ఆంజినేయులును కోరారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. అకారణంగా కుమార్‌ను చంపాలని ప్రయత్నం చేశాడని స్థానికులు అడ్డు రావడంతో ప్రాణాలతో బయటపడ్డాడని లేకుంటే ఘోరం జరిగేదన్నారు. దాడి చేసిన వ్యక్తి గ్రామంలో పోకిరిగా భయ కంపితు లను చేసేవాడన్నారు. కుమార్‌కు ఏమైన జరిగితే కుటుంబానికి దిక్కెవరన్నారు. ఎర్రిస్వామిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్య యత్నం కేసులు నమోదు చేయాలన్నారు. అలాగే కుమార్ కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందుకు ఎస్ఐ స్పందించి చట్టం ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామని బాధితులు కోరినట్లుగానే పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశామని ఎఫ్ఐఆర్ అందజేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్య క్రమంలో ఎమ్మార్పిఎస్ మహిళ అధ్యక్షురాలు స్వాతంత్ర కుమారి, నడి పి కుళ్లాయప్ప, వీరేష్, కుమార్, వీలర్ లక్ష్మన్న, రేకుల కుంట రామాంజి నేయులు, రామకృష్ణ, గోపాల్, అంజి తదితరులు పాల్గొన్నరు.

ఎస్ఐకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# ఉద్యోగుల కుటుంబాలకు అండగా నిలుస్తాం - విసి రంగ జనార్ధన్
## - ఇద్దరికి కారుణ్య నియామకాల ఉత్తర్వులు అందజేత

అనంతపురం సిటీ, ఆగస్టు 1 ప్రభాతవార్త

జెఎన్‌టియులో పని చేస్తూ అకాల మరణాలకు గురైన ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటామని విసి రంగ జనార్ధన్ పేర్కొన్నారు. జెఎన్‌టియుఎ కళాశాలలో ఇన్‌స్ట్రుమెంట్ రిపైరర్‌గా పని చేస్తున్న మహ్మద్ రఫి మరణించడంతో అతని కుమారుడు పన్వీర్ అహ్మద్‌కు కారుణ్య నియామక ఉత్తర్వులు అందించారు. అదే విధంగా ఇంజినీరింగ్ కళాశాలలో రికార్డు అస్టెంట్‌గా పని చేస్తున్న సునీల్‌కుమార్ మృతి చెందడంతో మృతుని భార్య రాజేశ్వరికి స్వీపర్‌గా కారుణ్య నియామక ఉత్తర్వులు అందించారు. విసి రంగ జనార్ధన్ చేతులు మీదుగా వారిద్దరికి నియామక పత్రాలను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా విసి రంగ జనార్ధన్ మాట్లాడుతూ.. జెఎన్‌టి యు ఏలో పని చేస్తున్న ఇరువురు ఉద్యోగులు అకాల మరణం పొందడం బాధాకరమన్నారు. వారి కుటుంబాలను ఆదుకోవాలన్న భావనతో ప్రభుత్వ నిబంధనల మేరకు వారి కుటుంబీకులకు కారుణ్య నియామకాలను అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ విజయ్‌కుమార్, రిజిస్ట్రార్ శశిధర్, కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, యూనివర్సిటీ బిఆర్ మధు సూధన్‌రెడ్డి, కళాశాల బిఆర్ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామక ఉత్తర్వులు జారీ చేస్తున్న విసి రంగ జనార్ధన్

# పవన్ కళ్యాణ్‌పై ప్యాకేజీ ఆరోపణలు నిరూపించకపోతే.. అంబటిని తరిమికొడతాం
## - ఒకటి కాదు, 151 మంది ఎమ్మెల్యేలు సినిమాలు తీసిన నష్టం లేదు
## - జనసేన నేత భవాని రవికుమార్

అనంతపురం అర్బన్, ఆగస్టు 1 ప్రభాతవార్త

.బ్రో సినిమాలో కేవలం ఒక డ్యాన్స్ బిట్ పెట్టగానే ఆ క్యారెక్టర్ తనదే అన్నట్టుగా తనకు తానే ఆపాదించుకుని కలవరానికి గురవుతున్న మంత్రి అంబటి రాంబాబు నిద్రలేని రాత్రులు గడుపుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు జనసేన రాష్ట్ర కార్యనిర్వహన ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రొఫెసర్ టిజి విశ్వప్రసాద్‌కు విదేశాల్లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు న్నాయని, టీడీపీ టిజి విశ్వప్రసాద్ ద్వారా ప్యాకేజీ ఇస్తోందని చేసిన ఆరోపణలు నిరూపించకపోతే, రాష్ట్రం నుంచి తరిమికొట్టాల్సి వస్తుందన్నారు. మీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డిపై ఉన్న కేసుల మాటేమిటో చెప్పాలన్నారు. ఆర్థిక నేరాల్లో కనీసం కోర్టుకు కూడా హాజరు కాని అధ్యక్షుడు వద్ద పని చేస్తున్న మీరు బ్లాక్‌మనీ, ప్యాకేజీ, ట్యాక్స్‌ల గురించి మాట్లాడటం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ంద న్నారు. పవన్ కళ్యాణ్‌పై సినిమాలు తీస్తామన్నారు. అంబటి ఒక సినిమా కా దు.. మీ 151 మంది ఎమ్మెల్యేలు 151 సినిమాలు తీసినా, పవన్ కళ్యాణ్‌కు ఫరక్ పడేదేమీ లేదన్నారు. పవన్ కళ్యాణ్‌ను రాజకీయంగా ఎదుర్కొనలేక మరోసారి అబద్ధపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని భవాని రవికుమార్ హెచ్చరించారు.

మాట్లాడుతున్న జనసేన నేత భవాని రవికుమార్

# గ్రంథాలయంకు పుస్తకాల వితరణ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త

జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు ఎల్ఎం. ఉమామోహన్‌రెడ్డికి డి.గోవింద రాజులు ఆర్‌డిటి డిప్యూటీ కలెక్టర్ అనంతపరం జిల్లా గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలు గ్రూప్-2, డిఎస్సీ, ఎస్ఎస్‌సి, పోలీస్‌కానిస్టేబుల్‌కు సంబంధించిన పుస్తకాలను గ్రంథాలయ సంస్థకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబటి కృష్ణారెడ్డి, మాజీ వ్యవసాయ శాఖ సలహా దారులు విచ్చేశారు. గోవిందరాజులు మాట్లాడుతూ.. విద్యార్థులు ఒక మంచి లక్ష్యంతో ముందుకు పోవాలని లక్ష సాధనతో సమాజానికి మంచి చేయాలని అన్నారు. అంబటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గ్రంథ్రాలయానికి పుస్తకాలు ఉచితంగా ఇచ్చినందుకు గోవిందరాజులుకి అభినందనలె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఎల్ఎం.మోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమ, ఉప గ్రంథాలయ అధికారి వి.సుబ్బరత్నమ్మ, సీనియర్ అసిస్టెంట్ కె.శివశంకర్, ఇంతియాజ్ అహ్మద్, బాషా, కావేరి తదితరులు, గ్రంథాలయ విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తకాలను వితరణ చేస్తున్న దృశ్యం

# రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తోంది

పుట్లూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఏపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఉమాశేఖర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర ప్రభుత్వం వాడిన నిధులను తిరిగి వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలన్నారు. తాడిపత్రిలోని లేబర్ కార్యాలయంలో ఐదు మండలాలకు సంబంధించి కార్మికుల క్లైములు 2019 నుండి పెండింగ్‌లో వున్నాయని వాటన్నింటిని పరిష్కరించాలన్నారు. ఇసుక కొరత నియంత్రించి సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏపి బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ ఫెడరేషన్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు శేఖర్, రైతుసంఘం నాయకులు చౌదరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గసభ్యులు పెద్దయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి, భవన నిర్మాణ కార్మిక సంఘం తాడిపత్రి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, రాజు, ఉపాధ్యక్షులు సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

సమావేశమైన దృశ్యం

# చంద్రబాబునాయుడు పర్యటనకు భారీగా తరలిరండి
## - మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

అమడగూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త

ఈ నెల 3వతేదీన ఓడిసి వయా కదిరి మీదుగా కోకంటి క్రాస్ వరకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన రోడ్‌షో, బహిరంగసభకు భారీగా తరలిరావాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి కళ్యాణమండపంలో మంగళవారం ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు రోడ్‌షో, బహిరంగసభకు మండలంలోని టిడిపి పార్టీ మాజీ డీలర్లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ వార్డు మెంబర్లు, బూత్ ఏజెంట్లు, నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యకర్తలను, మహిళలను భారీగా తరలించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌టి సెల్ అధికార ప్రతినిధి భూక్యకాలెనాయక్, మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, పార్టీ సీనియర్ నాయకులు రాజారెడ్డి, రమణారెడ్డి, అంగడి అమర, కడపల కృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, నియోజకవర్గం కార్యదర్శి రామాంజులు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్, బిసి సెల్ ఉపాధ్యక్షులు వెంకటేష్, మైనార్టీ అధ్యక్షులు రహమతుల్లా, గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు, భాస్కర్‌రెడ్డి, తెలుగుయువత పెద్దక భాస్కర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ మెంబర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

# ఆర్ఎంపి డాక్టర్ లక్ష్మినారాయణను పరామర్శించిన పల్లె

అమడగూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త

మండలంలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచు, ఆర్ఎంపి డాక్టర్ లక్ష్మినారాయణ అనారోగ్యం కారణంగా బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆయన ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆర్థిక సాయం అండగా వుంటానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మినారాయణను పరామర్శిస్తున్న పల్లె

# మండల వాసికి డాక్టరేట్ ప్రదానం

యాడికి, ఆగస్టు 1 ప్రభాతవార్త

మండలంలోని కోనఉప్పలపాడు గ్రామానికి చెందిన రైతు వద్దిరెడ్డి రామనాథరెడ్డి కుమారుడు భీమేశ్వర్‌రెడ్డికి మంగళవారం కర్ణాటక రాష్ట్రం బెల్గాం యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు అతని సన్నిహితులు తెలిపారు. విశ్వేశ్వరయ్య టెక్నాలజికల్ యూనివర్సిటీ బెల్గాంలో మేనేజ్‌మెంట్‌లో పరిశోధన చేసినందుకు యూనివర్సిటీ వారి చేతుల మీదుగా భీమేశ్వర్‌రెడ్డికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

భీమేశ్వర్‌రెడ్డికి డాక్టరేట్ ప్రదానం చేస్తున్న దృశ్యం

# టెక్‌లో ఓటు హక్కుపై అవగాహన సదస్సు

తాడిపత్రిరూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులకు మంగళవారం ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ మునివేలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ఉపయోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు వేయడానికి అర్హులన్నారు. ఓటు ఎలా ఈ మెయిల్ చేసుకోవాలో క్షుణ్ణంగా వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ ఇవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటే మన దేశానికి మంచి నాయకులు వస్తారని ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రతి ఒక్కరి చేత ఓటు ప్రతిజ్ఞ చేయించారు.

# విద్యార్థుల నడుమ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 1 ప్రభాతవార్త

నగరంలోని శారదా మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో మంగళవారం విద్యార్థినిల నడుమ రాష్ట్ర ఈడిగ కార్పోరేషన్ డైరెక్టర్ శ్యామల అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో అనంత పురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి జన్మదిన వేడుకల ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థినిలకు పంచిపెట్టారు. అనంతరం శ్యామలా అనిల్‌గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వర్గాలుగా చీలిపోయి అనంత పురం నగరాన్ని అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని అభివృద్ధికి మారుపేరుగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నిలిచారన్నారు. మరోమారు అర్బన్ ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ నాగరాజు, కన్వీనర్ మహేష్, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సుజాత, భారతి, జయమ్మ, నాయకులు గుజిరి హరినాథ్, కృష్ణ మూర్తి, ఆసిఫ్, ఇద్రీష్, సోహెల్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న ఈడిగ కార్పోరేషన్ డైరెక్టర్ శ్యామల

# శ

04ATP01_04ATP01.qxd 01-08-2023 PM 11:30 Page 1



## ఇది ప్రజల ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం ఆగష్టు 1 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని దండువారిపల్లి, కెకెఅగ్రహారం గ్రామంలో రైతుభరోసాకేంద్రం,వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్,గ్రామ సచి వాలయం,అంగన్వాడి కేంద్రం,మినరల్ వాటర్ ప్లాంట్‌ను రాష్ట్ర ప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరి సాంబశివారెడ్డి,జడ్పిచైర్ పర్సన్ బోయగిరిజమ్మ తోపాటు స్థానిక ప్రజాప్రతినిదులు కలసి ప్రారంబించారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు అవినీతికి,వివక్షతకు తావు ఇవ్వకూడదని పరిపాలన ప్రజలకు చేరువ కావాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయం వ్యవస్థను తీసుకొచ్చి ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్నారు.వైసిపి ప్రభుత్వం వచ్చాక గ్రామస్థాయిలో రైతుభరోసాకేంద్రాలు ఏర్పాటుచేసి ప్రతి రైతన్నను ఆదుకొనేందుకు విత్తనం నుండి పంట కొనుగోలువరకు తోడుగా ఉందన్నారు.గ్రామ స్థాయిలోనే వైయస్సార్ విలేజ్ క్లీనిక్‌లతో ప్రజలకు ఆరోగ్య భరోసా కలిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో జీవన శపలి జబ్బులు ఆదిలోనే వైద్యులు కట్టడి చేస్తున్నారు. అంగన్వాడి వర్కర్లకు కు వేతనాలు పెంచి నాడు నేడు ద్వార అంగన్వాడిల్లో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకొ చ్చిందన్నారు.ఆలూరు పౌండేషన్ ఆధ్వర్యంలో 5లక్షల సొంత ఖర్చులతో సురక్షిత మంచినీటి ప్లాంట్‌ను గ్రామంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వారి తోపాటు వైసిపి మ ండల ఇన్‌చార్జి ఆలూరి రమణరెడ్డి,మాజి ఎంపీపీ గువ్వల రాజశేఖర్‌రెడ్డి,ఎంపీపీ సునీత, జడ్పిటిసి నీలం భాస్కర్, జెసిఎస్ కన్వీనర్ పసులూరు బయపరెడ్డి, రాష్ట్ర మహిళ విభాగ కార్యదర్శి మనేరి కొం డమ్మ,వైస్ ఎంపీపీ2 సాకే లక్ష్మి నారాయణ, రంగా (రాయల్), సర్పంచు రామ్మెహన్, ఓబిరెడ్డి, మాజి సర్పంచు నారాయణ, తోపాటు పలువురుబనాయకులు కార్యకర్తలు అదికారులు తదితిరులు పాల్గొన్నారు.

విలేజ్ క్లీనిక్‌లను ప్రారంబించిన ఆలూరి సాంబశివారెడ్డి

## ఘనంగా నాయీబ్రాహ్మణ కార్యక్రమం విజయవంతం

మడకశిర టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో శ్రీస ద్గురు త్యాగరాజ స్వామి ఆరాధన, టీడీపీ నాయీబ్రాహ్మణ సాధికార సమితి జిల్లా మహా సభకు హాజరైన టీడీపీ మాజీ మంత్రి పరిటాల సునీత, పార్థ సారధి, గుండు మల తిపే ్పస్వామి, వైద్యం శాంతరావు, నాయీబ్రాహ్మ ణుల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నాయీ బ్రాహ్మణులు తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు కట్టుబడి ఉంటామని సత్యసాయి జిల్లా మడక శిర మండలం టీటీడీ కళ్యాణమం డపంలో శ్రీ సద్గురు త్యాగరాజ స్వామి ఆరాధన టీడీపీ నాయీబ్రాహ్మణ సమితి రాష్ట్ర అధ్యక్షులు శాంతా రావు తెలిపారు. ఈ సభను ఉద్దేశించి పరిటాల సునీత, పార్థసారధి మాట్లాడుతూ.. కుల వృత్తులు చాలా ప్రధానమైనవి అని తెలుగుదేశం పార్టీకి బిసి కులాల కృషి ఎంతో హర్షనీయమని అభినందిం చారు. అధునాతన టెక్నాలజీ ఉపయోగించి నాయీబ్రాహ్మణులు తమ కుల వృత్తిని మరింత అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. నాయీబ్రాహ్మణ సంఘం తరపున పరిటాల సునీత మ్మను పార్థసారధి గుండుమల తిప్పేస్వామిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పార్థసారధి మీడియాతో మాట్లాడుతూ.. అర్ధాంతంగా ఆగిపోయిన ప్రాజెక్టులను వీక్షించ డానికి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు వస్తున్నారని, రాబోయే కాలంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా చేసుకుంటే ఈప్రాజెక్టులన్నీ పూర్తి చేసే దిశగా సఫలం అవుతామని తెలిపారు.

నాయీబ్రాహ్మణుల సభకు హాజరైన జిల్లా అధ్యక్షులు పార్థసారధి, మాజీ మ ంత్రి పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

## ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత జగన్‌దే

### - గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

పామిడి, ఆగస్టు 01 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరిదిలోని 18వ వార్డులో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుంతకల్లు మున్సిఫల్ వైస్‌చైర్‌పర్సన్ నైరుతీరెడ్డితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి అధికారులు, వైసీపీ శ్రేణులతో కలిసి ప్రతి ఇంటికి ప్రభుత్వం అదిస్తున్న పథకాలను వివరిస్తూ ముద్రించిన బ్రోచర్లను అందజేశారు. జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ఆదిరించి ముఖ్య మంత్రిని చేయటం ద్వార రాష్ట్రం మరింత అభివృద్ధి చెందు తుందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి ప్రజాసం క్షేమమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలు ఆర్థికాభివృద్ధి సాదించేందుకు చేయూతను అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి మరో 30 ఏళ్ళు ముఖ్యమంత్రిగా కొన సాగించాలని ఆకాక్షించారు. అంతకుము ందు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, గుంతకల్లు మున్సిఫల్ వైస్‌చైర్ పర్సన్ నైరుతీరెడ్డికి ఘనస్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు వారిని సన్మానిం చారు. ఈకార్ య్రక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధు సూదన్‌రెడ్డి, ఎంపిడిఓ ప్రభాకర్ నాయక్, ఆర్ఐ క్రాంతికుమార్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఏపీసీపీ డీసీఎల్ ఏఈ మధుసూదన్, మెప్నా టిఎంసీ చంద్ర శేఖర్, వైసీపీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, గుత్తి మారెడ్డిట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి. సోరకాయలపేట, అనుంపల్లి సర్పంచులు నాగేశ్వర్‌రెడ్డి, నారాయణస్వామి, నాయకులు జానకి రామిరెడ్డి, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, జోజోడే కుమార్, హరినా థ్‌రెడ్డి, పి.కొండాపురం సునీల్ కుమార్‌రెడ్డి, పార్వతీ శ్వర్‌రెడ్డి, పి.కొత్తపల్లి ఎం. ఎంహెచ్. అనీల్‌కుమార్‌రెడ్డి, అనుంపల్లి సూరి, రామచంద్ర, ఈశ్వర్ ండ్రి,, రామనాథ్‌రెడ్డి, ఆసిఫ్, మునగల రంగనా యకులు, రెక్కల చంద్రశే ఖర్‌రెడ్డి, ఉమేష్, చంద్రశేఖర్‌రెడ్డి, ఓబుళేసు, శివయ్య, చినరాయుడు, నీలకంఠరెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సచ వాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి.

వై.వెంకట్రామిరెడ్డి, నైరుతీరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం.

## అభివృద్ధి,సంక్షేమం జగన్‌తోనే సాధ్యం

### - అవినీతి రహిత పాలన అందించడమే వైసీపీ ధ్యేయం - గడప గడపకు విశేష స్పందన

గుమ్మఘట్ట,ఆగష్టు 1,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కలుగోడు గ్రామ సచివాలయ పరిధిఓని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి,జడ్పిటిసి మహేష్,ఎంపీపీ భవాని,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు,సర్పంట్ కవితమ్మ పాల్గొని వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమం ముఖ్య మంత్రి సగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యం అంటూ ప్రభుత్వ విప్ రామచంద్రారెడి పేర్కొన్నారు.నియోజకవర్గాన్ని కూడా అన్ని విదాల అభివృద్ధి చేశారన్నారు.అవినీతి రహిత పాలన అందించడమే కాకుండా మీకు అందరికి తోడు నీడగా నిలుస్తున్న మన ముఖ్య మంత్రి సగన్మోహన్‌రెడ్డికి మీరంతా భాసటగా నిలవాలి అని,ఆయనకు మీ అందరి దీవేను, ఆశీర్వదాలు అందజేయాలని మళ్ళీ ముఖ్య మంత్రిగా జగన్మోహ న్‌రెడ్డిని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవని,జడ్పిటిసి మహేష్,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు, సర్పంచ్ కవితమ్మ, ఎంపిటిసి కాంతమ్మ, మాజి జడ్పిటిసి సన్నన్న,డీలర్ల సంఘం ఉపా ధ్యక్షుడు గోవిందప్ప, ఈఓ ఆర్‌డి సురేష్ బాబు, సర్పంచ్‌లు రమేష్, ఉమేష్,అనిల ఎంపిటిసి ఈరన్న, నాగేం ద్రప్ప,సూరయ్య, వీరారెడ్డి, హనుమంతరెడ్డి, గోవిందరెడ్డి ,గోవిందప్ప, శివ, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్న విప్ కాపు

## నిష్పక్షపాతంగా బదిలీలు చేసినా దుష్ప్రచారం చేస్తారా..

### - ఎంపిడిఓల తీరుపై జడ్పి చైర్మన్ అసంతృప్తి

అనంతపురం సిటీ, ఆగస్టు 1 ప్రభాతవార్త

నిష్పక్షపాతంగా పారదర్శకంగా బదిలీలు చేపట్టినా కొందరు డబ్బులు తీసుకుని బదిలీలు చేపట్టారని దుష్ప్రచారం చేయడం ఏమిటని ఎంపిడిఓల తీరు పట్ల జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధిపై ఎంపిడిఓలతో మంగళవారం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపిడిఓలుగా పదోన్నతి పొంది జిల్లాకు కేటాయించిన అధికారులను అభినందిస్తూ తమ పాలక వర్గం సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందని అభివృద్ధిలో అగ్రగామిగా మీ మీ మండలాలను నిలపాలని సూచించారు. అదే విధంగా ప్రతి ఎంపిడిఓ తప్పనిసరిగా మీ ప్రాంతాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు సమావేశాలలో ప్రోటోకాల్ పాటించాలని ఆరోపించారు. ఎప్పటికప్పుడు ప్రగతి నివేదికలను పంపిం చాలని సూచించారు. ఇటీవల చేపట్టిన బదిలీలు, పోస్టింగుల ప్రక్రియ లో తమ పాలక వర్గం నిష్పక్షపాతంగా అవినీతికి ఆస్కారం లేకుండా పని చేసిందన్నారు. మీలో ఎవరి వద్ద అయినా పోస్టింగుల కోసం డబ్బులు తీసు కున్నామా అని ప్రశ్నించారు. అటువంటి సందర్భంలో కొందరు డబ్బులు ఇచ్చి పోస్టింగులు పొందామని ప్రచారం చేస్తుండడం సమంజసం కాదన్నారు. ప్రతి ఎంపిడిఓ తప్పనిసరిగా నాడు-నేడు పనుల పురోగతిని పరిశీలించడం తోపాటు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీలు చేయాలని సూచించారు. అదే విధంగా సచివాలయాలను తప్పనిసరిగా పర్యవేక్షించాలని సచివాల య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు ఎంపిడిఓలు సచివాలయాల్లోని కొన్ని విభాగాల సిబ్బంది తమను పట్టించు కోవడం లేదని, తమ హెచ్‌ఓడిల ఆదేశాలను మాత్రమే పాటిస్తున్నారని చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా సచివాలయాల్లో సిబ్బంది కొరతపై చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. రెండు అంశాలపై తాను పరిశీలిస్తానని చైర్మన్ అధికారులకు భరోసా ఇచ్చారు. సమావేశంలో జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డితోపాటు పలువురు ఎంపిడిఓలు హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

## రెడ్డిపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### - ఎమ్మెల్యే శంకర నారాయణ

రొద్దం,ఆగష్టు 1,ప్రభాతవార్త: రొద్దం మండలంలో రెడ్డపల్లిపంచాయతీ, రెడ్డిపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా ఎమ్మెల్యే శంకర నారా యణ పాల్గొన్నారు.ఎమ్మెల్యేతో పాటు నాయకులు,ప్రజా ప్రతినిదులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లుతో కలసి ప్రతి గడప గడపకు వేళ్లి జగన న్న ప్రభుత్తం చేస్తున్న అభివృద్ధి, వారి కుటుంబాలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఎమ్మెల్యే శంకర నారాయణకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఎ ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యేకు సాదర స్వాదతం పలుకు తూ,జగనన్న ప్రభుత్వంలో మేము లబ్ది పోందుతున్నామని గ్రామస్తులు వ్యక్తం చేశారు.అలాగే ఈ కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజల వ్యక్తిగత సమ స్యలను సైతం తెలుసుకొని వాటిని అక్కడే అధికారుల సమక్షంలో పరిష్కారం చూపారు.ఈ కార్యక్రమంలో బి.నారాయణరెడ్డి,ఎన్, నారాయ ణరెడ్డి, మండల కన్వీనర్ తిమ్మ య్య,ఎంపీపీ చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ ఉజ్జినప్ప ,స్థానిక సర్పంచ్ రామంజి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు,వైస్ సర్పంచ్ హనుమంతరెడ్డి, వైసీపీ ముఖ్య నాయకులు ఆర్. అశోక్‌కుమార్, అశోక్‌రెడ్డి, డీలర్లు వెంకటేష్, చిన్న మైలారి,డిష్ చంద్ర, శంకర్‌రెడ్డి ,కెపి బా బు, శివ,అధికారులు, సచివాయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

దుకాణాలలో సంక్షేమ పథకాల గుర్తిఇ తెలియజేస్తున్న ఎమ్మెల్యే

## సాగు నీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలో వైసిపి ప్రభుత్వం విఫలం

### - చంద్రబాబు పర్యటనతో జగన్ గుండెల్లో రైల్లు - మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ఓబుళదేవరచెరువు, జూలై 1, ప్రభాతవార్త : రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలోని వెంకటసాయి ఐటిఐలో మంగళవారం మండల పార్టీ కన్వీనర్ జయచంద్ర ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మం త్రి పల్లె మాట్లాడుతూ.... సాగు నీటి ప్రాజెక్టులపై చిత్తశుద్ధి ఉందంటూ ఊదరగొట్టిన జగన్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులను కేటాయించకుండా శీత కన్ను వేశాడన్నారు. నిధులు లేకున్నా రాయలసీమలో ఆర్భాటంగా 23 ప్రాజెక్టులను ఒకే సారి మొదలు పెట్టి చేతులేత్తేశారన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో జగన్ విఫలం చెందారన్నారు. ప్రభుత్వ వైఫ ల్యాలను ఎండగట్టేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శనకు వస్తుడడంతో జగన్, వైసిపి నాయకుల గుండెల్లో రైల్లు పరుగెడుతున్నాయన్నారు. టిడిపి హాయా ంలో హంద్రీ-నీవా సుజల స్రవంతి పథకం ద్వారా గొల్లపల్లి రిజర్వాయర్ నింపి ఆ ప్రాంతంలోని చెరువులను నీటితో నింపి రైతాంగాన్ని ఆదుకున్నా మన్నారు. తాగునీటి కోసం చిత్రావతి బ్యాలెన్స్ రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మంచి నీటిని అందించానన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిలా అబద్ధపు హామీలను ఇవ్వలేదన్నారు. 193 చెరువులకు నీటిని నింపడమే తన లక్ష్యం అన్న అతను నియోజక వర్గంలో ఇంత వరకూ ఒక్క చెరువుకూ నీరు ఇవ్వలేదన్నారు. టిడిపి ప్రభుత్వంలోనే డిపిఆర్ సర్వే చేయించి ప్రణాళికలు సిద్ధం చేసినా వాటిని పునరుద్ధరి ంచడంలో శ్రీధర్‌రెడ్డి పూర్తిగా విఫలమ య్యాడన్నారు. రైతు సంక్షేమం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రైతుల ను పూర్తిగా విస్మరించి వారి సంక్షేమాన్ని గాలికి వదిలేశాడన్నారు. టిడిపి హాయాంలో రైతులను ఆదుకునేందుకు రైతు రథాలు, వ్యవసాయ పరికరా లు, డ్రిప్పు, స్పింకర్లు, రైయిన్ గన్లు, పైపులు అందించి రైతాంగాన్ని ఆదుకు న్నామన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి రైతులను దగా చేసేం దుకు సిద్ధంగా ఉన్నాడన్నారు. పంటల సాగు కోసం అప్పులు చేసి తీర్చలేక జగన్ ప్రభుత్వంలో 3115 మంది రైతులు ఆత్మహత్య చేసుకు న్నారన్నారు. సంక్షేమం పేరుతో ఒవైపు బటన్ నొక్కి మరో చేత్తో నెత్తిన ధరల కుంపటి పెట్టి లాక్కుంటు న్నారన్నారు. నిత్యావసర సరుకులు, బియ్య ం, బేడలు, కందిపప్పు, నూనెలు ధరల ఆకా శాన్నం టుతున్నాయ న్నారు. విద్యు త్ బిల్లులు 7 సార్లు పెంచి ప్రజ లను షాక్‌కు గురిచేస్తున్నార న్నా రు. జగన్‌కు ఒక సారి అవ కా శం ఇస్తే ఇలా ఉంది అంటే మ రో సారి అధికారం ఇస్తే ఎలా ఉంటుందో ఇక్క సారి ఆలోచించాలని గుర్తు చేశారు. జగన్ ఇంటికి పంపి తేనే రాష్ట్రం బాగుపడు తుందని కనుక వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్క టిడిపి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు. సమావేశంలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ పిట్టా ప్రభాకర్‌రెడ్డి, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి అంజినప్ప, ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి కాలేనాయక్, తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, సర్పంచ్ శంకర్‌రెడ్డి, టిఎన్‌టి యుసి నియోజకవర్గ కన్వీనర్ నిజాం, పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బడిశం రామాంజి నేయులు, నియోజకవర్గ బిసి సెల్ ఆంజనేయులు, మై నార్టీ సెల్ ఆరిఫ్‌ఖాన్, షాను, ఇర్షాద్, టిడిపి నాయకులు జయచంద్ర, చం ద్రశేఖ ర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, రమణారెడ్డి, గంగాద్రి, పీట్ల నాగరాజు, వగ్గనగ ారి రమేష్, బోనాల రామాంజినేయులు, జెరిపిటి ప్రసాద్, నారాయణ, మ స్తానమ్మ, ముంతాజ్, పాలమ్మ, కుమారి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

**చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి...** రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టుల సందర్శనార్థం విచ్చేస్తున్న జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఐటిఐలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పల్లె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు 3వతేది గురువారం జిల్లాలో పర్యటించనున్నారన్నారు. ముందుగా గొల్లపల్లి రిజర్వాయర్‌ను సందర్శించి కియా పరిశ్రమ, గోరంట్ల మీదుగా సాయంత్రం 3 గంటలకు ఓడీచెరువుకు చేరుకుంటారన్నారు. ఓడీచెరువులో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారన్నారు. అనంతరం కదిరి నియోజకవర్గం పర్యటించి కొక్కంటి క్రాస్‌లో బస చేస్తారన్నారు. చంద్రబాబు పర్యటనకు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న పల్లె

## రాజకీయ పార్టీల సమావేశంలో ఉద్రిక్తత..!

( మొదటి పేజీ తరువాయి ) ఇంటింటి సర్వే, ఓటర్ల తొలగింపులపైన టీడీపీ నాయకులు ఒకరి తరువాత ఒకరు ప్రశ్నించడం మొదలు పెట్టడంతో స్పందించిన ఈఆర్‌ఓ తాను మాట్లాడిన తరువాత ఒక పార్టీ నుండి ఒకరిద్దరు మాత్రమే మాట్లాడాలని సూచించారు. దీంతో టీడీపీ తరుపు న మాట్లాడిన ఆ పార్టీ నాయకుడు యేళ్ల తిమ్మప్ప టీడీపీకు చెందిన దాదాపు 7,800 ఓట్లను నియోజకవర్గ వ్యాప్తంగా గంపగుత్తగా తొలగిం చిది వాస్త వమా కాదా అంటూ ప్రశ్నించారు. ఎలాంటి క్లైములు తీసుకోకుండా తొలగిచమని ఎన్నికల కమీషన్ చెప్పిందా అంటూ నిలదీశారు. తాము జాబితాలు ఇస్తామని మేము సూచించిన వారి ఓట్లు కూడా తొలగిస్తారా అంటూ ప్రశ్నించగా ఆ పార్టీ నాయకులు ఆయన తో స్వరం పలికే ప్రయత్నం చేశారు. దీంతో స్పందించిన వైసీపీ నాయకులు పార్టీ తరపున ఒకరిని మాట్లాడమన్నపుడు మళ్లీ మీరెందుకు మాట్లాడుతున్నారని వారి వాదనలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. సమావేశంలో అరవడానికే మీరు వచ్చారా అని ప్రశ్నించారు. దీంతో అక్కడే ఉన్న యుపీఎస్ సీఐ వి.హరినాథ్ సిబ్బంది వాదులాడుకొంటున్న వారిని నిలువరించి వైసీపీ-టీడీపీ నాయకుల మధ్య అడ్డుగోడగా ఏర్పడగా సమావేశం కొనసాగింది. ఈఆర్‌ఓ, ఏఈఆర్‌ఓలు ఇంటింటి సర్వే నిబంధనలను కూలంకుశంగా వివరించగా ఆ తరువాత పలువురు అడిగిన ప్రశ్నలకు ఈఆర్‌ఓ సమాధానం చెబుతున్న క్రమంలో మరొకమారు టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకు ంది. ఈక్రమం లోనే వైసీపీకు చెందిన ఒక నాయకుడు టీడీపీ వారిపైకి ఛైర్ ఎత్తడంతో ఉద్రిక్తత నెలకొంది. మీరెంతంటే మీరెంతంటూ తోపులాట జరు గగా ఒకరికొకరు కొట్టుకోకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఇంతలోనే ఈఆర్ ఓ మాట్లాడుతూ ఇంత గందరగోలం మధ్య సమావేశం కొనసాగిం చలేమని మరొకమారు మండలానికి ఒక పార్టీ నుంచి ఒకరిద్దరు ప్రతినిధులతో నిర్వహిస్తామని సమావే శాన్ని అర్ధాంతరంగా వాయిదావేశారు. ఈ సమావే శంలో ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, కూడేరు, బెలుగుప్ప తహ శీల్దార్లు బి.ఈరమ్మ, అనీల్‌కుమార్, శేషారెడ్డి, ఓబలేసు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మునీంద్ర, సీనియర్ సహాయకులు సాయికృష్ణవంశీ, వైసీపీకు చందాచం ద్రమ్మ, యం. నరసింహులు, జి.వన్నప్ప, ఏ.సి.ఎర్రిస్వామి, యం.బ సవ రాజు, ఎస్.తిప్పయ్య, జోగి వెంకటేష్, యం.అశోక్‌కుమార్, బస న్న, ఆమిద్యాల రాజేష్, పామిడి సలీమ్, టీడీపీకు చెందిన దేవినేని పురు షోత్తం, యం. రామాంజి నేయులు, రేగటి నాగరాజు, నెట్టం రాంబా బు, యర్రగ ంట్ల వెంకటేష్, మోపిడి గోవిందు, నూతేటి వెంక టేశ్వర్లు, మాం ్యయ్య, వి.సుంకరత్నమ్మ, ప్యారం కేశవానంద, చాబాల ఎర్రి స్వామి, సీతారాములు, పి.రాజేష్, బీజేపీ నాయకులు మాల పాటి హరిప్ర సాద్, కాంగ్రెస్ నాయకులు సోనియాశీనా, ఇంద్రావతి ఓబు లేష్, వడ్ల ఆంజి నేయులు, సీపీఐ నాయకులు ఎస్.శివన్న, సీపీఎం నాయక ులు ఎన్. మధుసూదన్, జనసేన నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**అపోహాలొద్దు నిబంధలకు విరుద్ధంగా ఓటర్లను తొలగించం :** అపోహాలొద్దని విచారణ లేకుండా, క్లైములు తీసుకోకుండా గంపగుత్తగా ఓటర్లను తొలగించడం జరుగదని జెడ్పీ సీఈఓ, నియోజకవర్గ ఈఆర్‌ఓ కె.భాస్కర్‌రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డోర్ టు డోర్ వెరిఫికేషన్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ వాలంటీర్లు వెళ్లేందుకు వీలులేదని, కేవలం బీఎల్‌ఓలు, రాజకీయ పార్టీలు నియమించుకున్న బీఎల్‌ఏలు మాత్రమే సమన్వయంతో పాల్గొనాలన్నారు. 7,800 ఓటర్లను తొలగించినట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవంలేదని విచారణ జపిపి నివేదిక ఇవ్వాలని మాత్రమే శని, ఆది వారాలు సెలవురోజు కావున అతిజరూరు సర్క్యూర్ ఇచ్చామన్నారు. బీఎల్‌ఓలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారి వివరాలను తెలుసుకొని వారికిచ్చిన యాప్‌లో నమోదు చేస్తారన్నారు. యాప్ సమస్యలతో ఇప్పటిదాకా సర్వే నెమ్మదిగా జరిగిందని రెండు రోజులుగా కొత్తగా 4.8 వర్షన్ యాప్ వచ్చిందని ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. మరణించిన, పెళ్లైన, శాశ్వితంగా వలస వెళ్లినవారి వివరాలు తీసుకొని వారి కుటుంబ సభ్యుల నుండి క్లైములు స్వీకరించిన తరువాత డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసి తొలగిస్తామన్నారు. అదేక్రమంలో ఓటు హక్కు వయసువున్న వారిని ఓటర్లు చేర్చడానికి క్లైములు తీసుకుంటామని ఈఆర్‌ఓ కె.భాస్కర్‌రెడ్డి స్పష్టం చేశారు.

వైసీపీ, టీడీపీ నాయకుల మధ్య పోలీసులు అడ్డుగోడగా నిలబడి సమావేశం జరిపిస్తున్న దృశ్యం

తోపులాడుకొంటున్న టీడీపీ, వైసీపీ నాయకులను అడ్డుకొంటున్న పోలీసులు

## శనగల గూడూరు గ్రామంలో ఉద్రిక్తత

### - మైనర్ బాలికపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కారణం - దళితులు ఒకవైపు, అగ్